


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 331 మంగళవారం 26-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..



## ప్రజల సమస్యలు ఎజెండాగా

# చర్చించాలి

## కొత్త ఏడాదిలోకి అడుగిడుగుతున్న తరుణం

**- మనమంతా కలసికట్టుగా ముందుకు సాగాలి - రాజ్యాంగం ఆవిర్భవించి నేటికి 75 ఏళ్లు**

**- సంవిధాన్ సదన్‌లో నేడు రాజ్యాంగ దినోత్సవం -పార్లమెంట్ సమావేశాల నేపత్యంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,నవంబర్25:** ప్రజలతో తిరస్కరణకు గురైన వారు పార్లమెంట్‌ను నియంత్రించే పనిలో ఉన్నారని ప్రధాని మోడీ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వారి సమస్యలపై చర్చకు అంతా సిద్దంగా ఉండాలని, ప్రభుత్వం అందుకు సంసిద్దంగా ఉందన్నారు. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ వెలుపల మీడియా పాయింట్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడారు. పార్లమెంట్‌లో ఫలవంతమైన చర్చలు జరగాలని అధికార, విపక్ష సభ్యులను మోదీ కోరారు.ప్రస్తుతం మనం 2024ను పూర్తి చేసుకోబోతున్నాం అని అన్నారు. పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు. 2025 కోసం దేశం సిద్ధమవుతోంది. ఈ పార్లమెంట్ సమావేశాలు ఎన్నో అంశాలపరంగా ముఖ్యమైనవి. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి ఈ నవంబరు 26 నాటికి 75వ ఏడాదిలోకి అడుగు పెడుతున్నాం. దానికి గుర్తుగా రేపు సంవిధాన్ సదన్‌లో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించుకుందాం అని మోదీ మీడియాతో మాట్లాడారు. ప్రజల చేత తిరస్కరణకు గురైన కొందరు వ్యక్తులు.. కొందరి చేత గూండాయిజం చేయించి, పార్లమెంట్‌ను నియంత్రించేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి చర్యలను దేశ ప్రజలంతా చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు వారు చూస్తూ ఊరుకోరు. అయితే ఇక్కడ బాధించే విషయం ఏంటంటే.. పార్టీలతో సంబంధం లేకుండా కొత్తగా పార్లమెంట్‌కు ఎన్నికైన వారు కొత్త ఆలోచనలతో వస్తుంటారు. కొందరి గందరగోళ చర్యల వల్ల కొత్త ఎంపీలకు సభలో మాట్లాడే అవకాశం రావడం లేదు. వారు ప్రజాస్వామ్య స్ఫూర్తిని గౌరవించరు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోరు. వారికి ప్రజలపై ఎలాంటి బాధ్యత ఉండదు. అందుకే వారు ప్రజల అంచనాలను ఎన్నటికీ అందుకోలేరని మోదీ సభా కార్యకలాపాలు సాగనివ్వని వారి తీరును ఆక్షేపించారు. ప్రపంచం ఇప్పుడు మనల్ని ఎంతో ఆశావహ దృక్పథంతో చూస్తోంది. ఆ గౌరవం పెంపొందేలా సభలో మన ప్రవర్తన ఉండాలి. పార్లమెంట్ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం ఉంది. దానికి అనుగుణంగా మనం నడుచుకోవాలి. వివిధ అంశాలను సరైన రీతిలో సభలో ఎత్తిచూపడం ద్వారా మనం వారి ఆకాంక్షలను నెరవేర్చగలం. దానినుంచి రాబోయే తరాలు ప్రేరణ పొందుతాయి. ఈ సెషన్ ఫలవంతంగా ఉంటుందని ఆశిస్తున్నాను. ఈ సమావేశాలను ఉత్సాహంగా ముందుకుతీసుకెళ్లాలని ఎంపీలందరినీ కోరుతున్నానని మోదీ అన్నారు. దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు.

## స్కిల్ వర్సిటీ విరాళం

# వందకోట్లు వెనక్కి

**ఆదానీ డబ్బులు తీసుకోరాదని నిర్ణయం**

**విమర్శల నేపథ్యంలో సిఎం రేవంత్ ప్రకటన**



**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్ 25:** అదానీ గ్రూప్‌పై లంచాల విమర్శల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూప్ ప్రకటించిన రూ.100 కోట్ల విరాళాన్ని స్వీకరించరాదని నిర్ణయించింది. ఈ విషయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆ గ్రూప్‌పై విమర్శల దృష్ట్యా అదానీ ఫౌండేషన్ నుంచి విరాళాన్ని తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆ అదానీ గ్రూపునకు లేఖ పంపినట్లు సీఎం వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. అయితే ఆదానీపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వందకోట్ల విరాళం తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించకూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్బంగా ఆయన ప్రకటించారు.

## సీఎం పీఠంపై

# వీడని ఉత్కంఠ

**ముంబై,నవంబర్ 25:** 'మహాయుతి' కూటమి 236



సీట్లతో అసెంబ్లీ ఎన్నికల్లో భారీ విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. సీఎం సీటుకు సంబంధించి ఏదైనా ఫార్ములాపై చర్చ జరుగుతోందా అనే విషయంపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ సోమవారం స్పందించారు. అలాంటి ఫార్ములా ఏదీ చర్చకు రాలేదని ఆయన చెప్పారు. మహాయుతి ప్రభుత్వానికి పట్టం కడుతూ ప్రజలు చాలా గట్టి తీర్పునిచ్చారని, అసెంబ్లీ విపక్ష నేత పదవికి అవసరమైన సంఖ్యాబలం కూడా 'మహా వికాస్ అఘాడి'కి రాలేదని చెప్పారు. "ఏ ఫార్ములాపై చర్చ జరగడం లేదు. మేము ముగ్గురూ (కూటమి) కలిసి సీఎం పదవిపై చర్చిస్తాం. అసెంబ్లీలో ఎన్‌సీపీ నేతగా నన్ను ఎన్నుకున్నారు. శివసేన తరఫున ఏక్‌నాథ్ షిండే ఎన్నికయ్యారు. బీజేపీ కూడా ఇదే చేసింది. మేము కలిసి చర్చించుకుని సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం" అని అజిత్ పవార్ తెలిపారు. సీఎం రేసులో బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ముందంజలో ఉన్నారు. బీజేపీ పోటీ చేసిన 149 స్థానాల్లో 132 స్థానాలను ఆ పార్టీ గెలుచుకోవడంతో ఫడ్నవిస్‌కు మూడోసారి సీఎం పగ్గాలు అప్పగిస్తారనే వాదన బలంగా ఉంది. మరోవైపు సీఎం రేసులో ఏక్‌నాథ్ షిండే ఉన్నారని ఆ పార్టీ నేత సంజయ్ షిర్‌సత్ తెలిపారు. సీఎం ఎవరనేది అంతిమంగా ఢిల్లీలో నిర్ణయిస్తారని, చర్చలు జరుగుతున్నందున ఫలితం ఏమిటనేది వేచిచూడాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నందున దానిని కూడా సీఎం ఎంపిక విషయంలో పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. మంగళవారానికి ఒక స్పష్టత వస్తుందని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు

# దగ్గరపడ్డాయ్



## మహారాష్ట్రలో తగిన బుద్ధి చెప్పారు

**రాళ్లలో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు**

**బీఆర్ఎస్ మీదే కేసులా... కాంగ్రెస్ మీద కేసులుండవా.?**

**మహబూబాబాద్ మహాధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం**

**తొలి సమయం, హైదరాబాద్, నవంబర్ 25:** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గిరిజన, దళిత, పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని తెలిపారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారని పేర్కొన్నారు. నేను ఇక్కడ వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారని కేటీఆర్ తెలిపారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా.. రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద కేసులు ఉండవా? అని నిలదీశారు. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మానుకోటలో ధర్నా చేస్తామంటే లగచర్లలో జరిగిన సంఘటనకు మానుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ ప్రశ్నించారని తెలిపారు. కొడంగల్ రైతుల కోసం ఒక్క మానుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడెక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. .రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతామంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడమని కేటీఆర్ అన్నారు. మేము కేసీఆర్ తయారు చేసిన దళం.. భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. మానుకోట రాళ్ల మహత్మ్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసని అన్నారు. మానుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చిందని అన్నారు. ఇవాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. ఈ మహా ధర్నాకు వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారని.. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మానుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోందని అన్నారు.ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు.

## ప్రధాని మోదీ విశాఖ

# పర్యటన రద్దు

**తుపాను హెచ్చరికలతో ప్రధాని పర్యటన రద్దు**

అమరావతి, నవంబర్ 25 (ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన పర్యటన రద్దయింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో ప్రధాని మోదీ విశాఖ పర్యటన రద్దు చేసుకున్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 29న ప్రధాని మోదీ విశాఖలో పర్యటించాల్సి ఉంది. అయితే ప్రతికూల వాతావరణ హెచ్చరికలతో మోదీ పర్యటన రద్దు అయినట్లు పీఎంవో తెలిపింది. అనకాపల్లి పూడిమడకలోని ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ హబ్ శంకుస్థాపనతో పాటు జాతీయ రహదారుల అంకితం, కొన్ని రైల్వే ప్రాజెక్టులను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయాల్సి ఉంది. ఈ పర్యటనలో భాగంగా విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజీ స్టేడియంలో లక్ష మందితో భారీ బహిరంగ సభ సైతం నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, తీవ్ర వాయుగుండంగా మారుతోంది.

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత

**ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పెరిగిన చలి తీవ్రత**

**పలుచోట్ల 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదు**

**తొలి సమయం, హైదరాబాద్,నవంబర్25:**

తెలంగాణ చలి తీవ్రత బాగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదు అవుతున్నట్టు తెలుస్తోంది. ఏపీలో వర్షాలు పడే అవకాశం ఉన్నప్పటికీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని అంటున్నారు. హైదరాబాద్‌లో కూడా చలి పిడుగు భయపెడుతోంది. గరిష్ట, కనిష్ట ఉష్ణోగ్రతలు రెండూ దారుణంగా పడిపోయాయి. రాత్రి చలి వణికిస్తుంటే ఉదయం పొగమంచు మరింత భయపెడుతోంది. వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని అధికారులు సూచిస్తున్నారు. చలి, పొగమంచు కారణంగా కాలుష్య తీవ్రత కూడా హైదరాబాద్‌లో విపరీతంగా పెరిగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షావరణం ఉంటే తెలంగాణలో మాత్రం ఎముకలు కొరికే చలి ఇబ్బంది పెడుతోంది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం చలి తీవ్రత పెరిగింది.

## పరారీలో రామ్‌గోపాల్ వర్మ?

**తమిళనాడులో ఉన్నట్టు గుర్తించిన పోలీసులు**

**అమరావతి, నవంబర్ 25:**

దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ పరారీలో ఉన్నట్టు ప్రకాశం జిల్లా పోలీసులు అనుమానిస్తున్నారు. రెండుసార్లు విచారణకు హాజరుకాకపోవడంతో అరెస్టు ఖాయమని గ్రహించిన ఆయన తప్పించుకుని తిరుగుతున్నారని భావిస్తున్నారు. అందుకే ఆయన ఎక్కడ ఉన్నా సరే పట్టుకోవాలని చూస్తున్నారు. అయితే ఇప్పుడు పోలీసులకు అందుకున్న సమాచారం ప్రకారం తమిళనాడులో ఆర్జీవీ ఉన్నారని తెలుస్తోంది. అందుకే ఆయన్ని అక్కకడే పట్టుకోవాలని చూస్తున్నారు. తమిళనాడులో ఉన్న ఆర్జీవీ అరెస్టు చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. అక్కడి పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఆయనకు వ్యతిరేకంగా నమోదు అయిన కేసుల వివరాలు, కోర్టు తీర్పులను పోలీసులకు తెలియజేశారు. ఈ మేరకు ఆయన అరెస్టుకు సహకరించాలని వారిని కోరబోతున్నారు. ఆర్జీవీ ఇంట్లోనే విచారణ చేసేందుకు ప్రకాశం జిల్లా పోలీసులు హైదరాబాద్‌లో ఉన్న ఇంటికి వచ్చారు. అప్పటికే ఆయన ఇంటి నుంచి వెళ్లిపోయారని సిబ్బంది తెలియజేశారు. ఎక్కడికి వెళ్లారని ఆరా తీస్తే తమకు తెలియదని చెప్పారు. అయితే పోలీసులు వారిని విచారించి ఆర్జీవీ ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై వివరణ ఇవ్వాలని విచారణకు రావాలని ఇప్పటికే రెండుసార్లు ఒంగోలు పోలీసులు ఆర్జీవి నోటీసులు జారీ చేశారు. తనకు షూటింగ్ ఉన్నందున విచారణకు హాజరుకాలేనని మొదటి సారి పోలీసులకు సమాధానం చెప్పారు ఆర్జీవి. రెండోసారి నోటీసులు జారీ చేశారు. దాని ప్రకారం ఇవాళ హాజరుకావాల్సి ఉంది. దీంతో ఆయన విచారణకు హాజరుకాకపోవడంతోపాటు మరో రెండు వారాల సమయం కావాలని కోరినట్టు చెబుతున్నారు. విచారణకు ఆర్జీవీ మరింత సమయం అడగడంతో పోలీసులు నేరుగా ఆయన ఇంటికి వచ్చారు. ఇలా ఇంటికి రావడంపై ఆర్జీవీ అడ్వకేట్ అభ్యంతరం వ్యక్తం చేశారు. హైకోర్టులో పిటిషన్ల విచారణ పెండింగ్‌లో ఉందని మరో రెండు వారాలు గడువు కూడా కోరామన్నారు.

# వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి..



**తొలి సమయం హైద్రాబాద్ :** నిత్యావసర ధరలు, వైద్య ఖర్చులపై కేంద్రం తాజాగా నివేదిక వెల్లడించింది. ధరల జాతీయ సగటు దాదాపు వంద శాతం నుంచి 200 శాతం వరకు పెరిగినట్లు 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 నివేదిక వెల్లడించింది. చాలా రాష్ట్రాలలో సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతోంది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబా ల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు.నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళు ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే. పూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతు న్నాయి. ఫలితంగా ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది.వ్యవసాయం చేయడం దండుగ అని ఇప్పటికే చాలామంది రైతులు అభిప్రాయపడు తున్నారు. తమ పిల్లలను మాత్రం ఈ రొంపిలోకి దింపొద్దని బలంగా అనుకుంటున్నారు. చాలామందిలో ఈ అభిప్రాయం ఉండటంతో అసలు వచ్చే కొన్నేళ్లలో వ్యవసాయంలోకి కొత్త తరం వస్తుందా? అనే భయాలు నెలకొన్నాయి. గతంలో ప్రతి రైతు తమకు ఉన్న నైపుణ్యాలతో సాగు మెళకువలు పెంచుకుంటూ కొత్త ప్రయోగాలు చేస్తూ దిగుబడి పెంచుకునేవారు. రకరకాల ఉపయోగకరమైన చిరుధాన్యాలు సహా పప్పు దినుసులు సాగు చేసేవారు. కానీ, ఇప్పుడు పల్లెల్లో ప్రధానంగా వరి.. తర్వాత మొక్కజొన్న, పత్తి తప్ప మిగతా పంటలపై దృష్టి పెట్టడంలేదు. వరికి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తుండటంతో పంటకు మినిమం గ్యారంటీ అన్న కోణంలో రైతులు ఆలోచిస్తున్నారు. కానీ, చిరుధాన్యాలు, పప్పుదినుసులు పండిస్తే అంతకుమించి లాభం వస్తుందని రైతులకు తెలిసినా.. ధైర్యం చేయలేకపోతున్నారు. అకాల వర్షాలకు ఇతర పంటలు నష్టపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వదని.. దిగుబడి అనుకున్నంత రాకపోతే ఎలా అన్న భయాలు వారిని కొత్త పంటల దిశగా ఆలోచించనీయడంలేదు. ప్రభుత్వాలు, ముఖ్యంగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుని రైతులకు తగిన సలహాలు ఇస్తే పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశం ఉంటుంది.మరోవైపు, పిల్లల చదవుల కోసం చాలా మంది యువ రైతులు వ్యవసాయాన్ని వదిలేస్తున్నారు. పల్లెల్లోని మౌలిక వసతుల లేమి వల్ల పట్టణాలు నగరాలకు వలసపోతున్నారు. వాచ్‌మన్ ఉద్యోగాలు, లేబర్ పనులు కూడా చేయడానికి వెనుకాడటం లేదు. చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగుపెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశిరచే పరిస్థితి వస్తుంది. దేశంలో సగటున వ్యక్తి ఆదాయం 12 ఏళ్లలో రెట్టింపైనా.. జీవన ప్రమాణాల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. సామాన్యుల రోజువారీ జీవనానికి కావాల్సిన నిత్యావసర వస్తువుల నుంచి వైద్యం వరకూ ఖర్చులు అంతే స్థాయిలో పెరిగాయి. 'వినియోగదారుల ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్-సీపీఐ)', వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ఫుడ్ ప్రైస్ ఇండెక్స్-సీఎఫ్‌పీఐ) 2024 ఆగస్టు నివేదికను ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సంస్థకు చెందిన క్షేత్రస్థాయి సిబ్బంది తయారు చేశారు. వీరు దేశవ్యాప్తంగా 1,114 పట్టణాల్లోని మార్కెట్లు, 1,181 గ్రామాల నుంచి సేకరించిన ధరల వివరాలతో సిద్ధం చేశారు. దాని ప్రకారం ఈ ఆగస్టు నివేదికను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా కీలకమైన నిత్యావసర సరుకుల ధరల్లో వ్యత్యాసం, సరుకుల వారీగా, రాష్ట్రాల వారీగా పేర్కొంది. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంపై దృష్టి సారించి..వ్యవసాయం చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు తగిన

# రాచనాగుల రహస్యం బయటపడింది




**తొలి సమయం హైద్రాబాద్ :** పేరుకు తగినట్టుగానే రాచనాగు చాలా పొడవైన పాము. దీనినే కింగ్ కోబ్రా అంటామను. ఇది మూడు నుంచి నాలుగు అడుగుల పొడవు ఉంటుంది. దీన్నిచూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. సాధారణంగా ఇది మనుషులకు దూరంగా ఉంటుంది. అయినప్పటికీ వాటిపైన సర్వేలు నిర్వహించే సమయంలో, లేదా వాటిని రక్షించే సమయంలో, లేదా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో రాచనాగులు మనుషులపై దాడి చేసే ప్రమాదం ఉంది. అలాంటి పరిస్థితిలోనే, సరీసృపాల పరిశోధకులు డాక్టర్ గౌరీ శంకర్‌ను 2005లో కోబ్రా కాటు వేసింది. ఏనుగును సైతం చంపగల ఈ విషసర్పం కాటు వేసిన తర్వాత, ఆయన మరణం అంచుల వరకు వెళ్లి వచ్చారు. ఆ తర్వాత కోబ్రాపై ఆయన మరింత నిశితంగా పరిశోధనలు చేయడం ప్రారంభించారు. ఈ పరిశోధనల్లో భాగంగా ఆయన బృందం 180 ఏళ్లకు పైగా వెలుగుచూడని ఓ శాస్త్రీయ రహస్యాన్ని బయటకు తీసింది. ÷ారతదేశంలో పాము కాటుకు, ప్రత్యేకించి కోబ్రా కాటుకు ఎలాంటి మందూ లేదు. థాయ్‌లాండ్ నుంచి ఔషధాలు దిగుమతి చేసుకుంటాం. డాక్టర్ గౌరీ శంకర్‌ను పాము కరిచినప్పుడు థాయ్‌లాండ్ నుంచి తెచ్చిన ఔషధం ఆయన శరీరానికి సరిపడలేదు. అలాగే భారత్‌లో అందుబాటులో ఉన్న కంబైన్డ్ ఎ÷-లాసెంటల్ ఔషధం కూడా అలర్జీలకు కారణమవు తోంది. అదృష్టవశాత్తూ ఆ పాము ఆయన్ని పూర్తిస్థాయిలో కాటేయలేదు. కోబ్రా విషం వల్ల కలిగే నాడీ సంబంధిత సమస్యలకు యాంటీ ఎమెటిక్ డ్రగ్స్ సరిగ్గా పనిచేయకపోతే పాము కాటు తర్వాత కనిపించే లక్షణాలను బట్టి చికిత్స అందించాల్సి ఉంటుంది. కరోనా మహమ్మారి విజృంభించిన తొలినాళ్లలో సరైన మందులు లేకపోవడంతో పాము కాటు తర్వాత అతనిలో కనిపించిన లక్షణాల ఆధారంగా చికిత్స అందించారు.చాలా అడ్డంకులను దాటుకుని చివరకు గౌరీ శంకర్ కోలుకున్నారు. తర రకాల పాములపై చేసినన్ని అధ్యయనాలు కింగ్ కోబ్రాపై జరగలేదు. గత 15 ఏళ్లుగా మాత్రమే ఇలాంటి అధ్యయనాలు మొదలయ్యాయి. ఇన్నేళ్లుగా నిర్వహించిన అధ్యయనాలన్నీ.. బంధించి ఉన్న కోబ్రాలపై మాత్రమే జరిగాయి. కోబ్రాల సహజ ఆవాసాలలో లోతైన అధ్యయనాలు జరగలేదు. అందుకే వాటి గురించిన శాస్త్రీయ నిజాలు అనేక ఏళు ్లగా బయటకు రాలేదు. ప్రపంచంలో మొత్తం నాలుగు రకాల కోబ్రా జాతులున్నాయి. కోబ్రా జాతులను గుర్తించి, పేర్లు పెట్టేందుకు 1961వరకు ప్రయత్నాలు జరిగినప్పటికీ అవి ఫలించలేదు. డాక్టర్ గౌరీ శంకర్ బఈందం పూర్తి సమాచారంతో ఇప్పుడు అది చేయగలిగారు. క్కో రకం కోబ్రా ఒక్కో తరహా ప్రత్యేక భౌగోళిక పరిస్థితుల్లో నివసిస్తుంది. పశ్చిమ కనుమలలో ఒక్క జాతికి చెందిన రాచనాగు మాత్రమే ఉంది.న్నాళ్లూ భారతదేశంలో ఓఫియోఫేగస్ హన్నా అనే శాస్త్రీయ నామం ఉన్న ఒక రాచనాగు జాతి మాత్రమే నివసిస్తుందని భావించారు. అదే శాస్త్రీయ నామానికి చెందిన రాచనాగ జాతులు ఉత్తర భారతదేశంలో, తూర్పు భారత్‌లో ఉన్నాయని గుర్తించారు. అలాగే తూర్పు పాకిస్తాన్‌లోనూ అవి ఉన్నాయి. ఈ రాచనాగు, పశ్చిమ కనుమలలో నివసించే రాచనాగు రెండు విభిన్నజాతులకు చెందినవి. దశాబ్దంపాటు డాక్టర్ గౌరీ శంకర్, ఆయన బృందం నిర్వహించిన పరిశోధనలో ఇది తేలింది.తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్టాల్లోని పశ్చిమ కనుమల్లో నివసించే ప్రత్యేక జాతి ప్రపంచంలో మరెక్కడా లేదని ఈ అధ్యయనంలో తేలింది. పరిశోధకులు ఈ ప్రత్యేకమైన కింగ్ స్నేక్‌కు ఓఫియోఫాగస్ కళింగ అని పేరు కూడా పెట్టారు.÷ూచనాగు అని పిలుస్తున్నప్పటికీ, ఇవి శాస్త్రీయంగా కోబ్రా కుటుంబానికి చెందినవే, కానీ వీటి లక్షణాలు వేరుగా ఉంటాయి. రెండు రకాల పాముల ఆవాసాలు, జీవనశైలి, ప్రవర్తనలో తేడాలు ఉన్నాయి. కోబ్రాలు నాజా జాతికి చెందినవి. కానీ, రాచనాగులను ఓపియోఫేగస్ జాతి కింద వర్గీకరించారు. శరీర పరిమాణంలో రెండింటికీ చాలా తేడా ఉంది. కోబ్రాలు 6 నుంచి 8 అడుగుల వరకు పెరుగుతాయి. కానీ భారతదేశంలో కనిపించే రాచనాగు గరిష్ఠంగా 14 అడుగుల వరకు పెరుగుతుంది. కోబ్రా శరీరమంతా ఒకే రంగులో ఉంటుంది. కానీ కింగ్ కోబ్రా శరీరంపై లేత రంగులో చారలుంటాయి. నుషులు నివసించే ప్రాంతాలలో డ్రాగన్ ఎక్కువగా కనిపిస్తుంటుంది. అయితే, రాచనాగులు ఎక్కువగా దట్టమైన, ఎత్తైన అడవులలో నివసిస్తాయి. ఇటీవలి కాలంలో అవి జనావాసాల్లో కూడా కనిపిస్తున్నాయి. ఒకే చోట ఒకటి కంటే ఎక్కువ కోబ్రాలు కనిపిస్తే ఆందోళన కలుగుతుంది. అయితే రాచనాగులు మనుషులు నివసించే ప్రాంతాల్లో ఉండగలవు. అంతే కాకుండా అవి తీసుకునే ఆహారంలో, సంతానోత్పత్తి విధానంలో తేడాలున్నాయి. రాచనాగులకు గూడు కట్టుకుని, అందులో గుడ్లు పెట్టే అలవాటు ఉంది. గుడ్లు పొదిగి పిల్లలయ్యేదాకా ఆ పాములు వాటిని జాగ్రత్తగా సంరక్షిస్తాయి. కోబ్రాలకు కూడా గుడ్లను సంరక్షించే అలవాటు ఉన్నప్పటికీ... వాటికి గూడు కట్టుకునే అలవాటు లేదు. వీటితో పాటు ఈ రెండింటి మధ్య ఇంకో ముఖ్యమైన తేడా ఉంది. చి÷-టటెలుకలు, పక్షులు, కప్పలు వంటివాటిని కోబ్రాలు తింటాయి. కానీ కింగ్ కోబ్రా తినే ఆహారంలో ఇతర పాములు మొదటి ప్రాధాన్యంగా ఉంటాయి. పచ్చపాములను, ఇతర చిన్న పాములను ఇవి తింటాయి. కింగ్ కోబ్రా కాటు వల్ల మరణించే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. భారత్‌లో యాంటీ ఎమెటిక్స్ అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టకపోడానికి ఇది ఓ కారణం. భారత దేశంలో కోబ్రా కాటువేయడం చాలా తక్కువగా జరుగుతున్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల కొంచెం ఇవి పెరిగాయి. దీని కాటుకు పూర్తి స్థాయిలో మందు లేదు. వీటి మందుతయారీపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది.

# మహా పీఠంపై ఎవరు? తెరపైకి కొత్త ముఖాలు !

**తొలి సమయం హైద్రాబాద్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 'మహాయుతి' బంపర్ మెజార్టీ సాధించింది. అయితే, ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇస్తారు? కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి ఆ పదవి దక్కుతుంది? ఏ నేత ఆ కుర్చీలో కూర్చుంటారనేది ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే ఆ పదవిని వదులుకుని అత్యధికంగా 132 సీట్లు గెలిచిన బీజేపీకి చెందిన మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మద్దతు ఇస్తారా?ఒకవేళ ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీకే సీఎం పదవి ఇస్తే ఫడణవీస్‌కే అవకాశం దొరుకుతుందా? లేదంటే కొత్తవారికి చాన్స్ వస్తుందా? కూటమిలోని మరో పార్టీ నేషనలిస్ట్ కాంగ్రెస్ నేత అజిత్ పవార్ కూడా రేసులోకి వస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికితే కొత్త సీఎం ఎవరనే ప్రశ్నకు జవాబు చెప్పడం సులభమవుతుంది. హారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ శిందే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కూటమి ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదు. మహా వికాస్ అఘాడి పరిస్థితీ అదే. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే తమ మధ్య గొడవలు రావచ్చని పార్టీల నేతలు ఆందోళన చెంది ఉండవచ్చు. అందుకే ఈ వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత తేల్చుకోవాలని భావించి ముందుగా ప్రకటన చేయలేదు. కానీ, ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడిలో ముఖ్యమంత్రి పదవి మీద చాలా గందరగోళం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే స్వయంగా ముఖ్యమంత్రి పదవికి ముందుకు రావడానికి ఆసక్తి చూపించారు. అయితే కూటమిలోని మరో రెండు పార్టీలు కాంగ్రెస్, ఎన్సీపీ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇక 'మహాయుతి'లో ఎన్నికలకు ముందు అలాంటి గందగోళం లేదు. ఈ కూటమి కూడా సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించనప్పటికీ నేతలెవరూ దానిపై ఆసక్తి కనబరుస్తూ ప్రకటనలేమీ చేయలేదు. అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అనేక 'ఆప్షన్స్' ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది కాబట్టి ఆ పార్టీ నేత సీఎం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, త్వరలో ముంబయి కార్పొరేషన్ సహా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో అవన్నీ దృష్టిలో పెట్టుకుని బీజేపీలోనే కొత్త ముఖాలను తీసుకువచ్చే అవకాశం కూడా లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అదే నేతను సీఎంగా కొనసాగించడం లేదాఎన్నికల ఫలితాల తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడం కూడా జరగొచ్చని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఏక్‌నాథ్ శిందేను ముఖ్యమంత్రిగా కొనసాగించడం మరో ప్రత్యామ్నా యంగా కనిపిస్తోంది. 'మళ్లీ వస్తా' అని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఫడణవీస్‌కు అవకాశం ఇచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేము. బీజేపీ నుంచే కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ఫడణవీస్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే అవకాశాలూ ఉండొచ్చు. అనేక ఆప్షన్స్ ఉన్నప్పటికీ ఏక్‌నాథ్ శిందే, ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శివసేన, ఎన్సీపీలో సీఎం అభ్యర్థులు ఒక్కొక్కరే ఉన్నారు కానీ బీజేపీలో ఆ సంఖ్య పెద్దదే. ఫడణవీస్ కాకుండా వినిపించే మరో పేరు వినోద్ తావ్డే.హారాష్ట్ర రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు 'ఎదిగిన' వినోద్ తావ్డే 2014 నుంచి ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి కాగలరా? ఎన్నికలకు కేవలం ఒక రోజు ముందు, గోరేగావ్‌లోని వివంతా హోటల్ దగ్గర తావ్డే డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ బహుజన్ వికాస్ అఘాడి కార్యకర్తలు వినోద్ తావ్డేను చుట్టుముట్టారు.ఈ కేసు జనం నోళ్లలో నానింది. ఈ కేసు కారణంగా వినోద్ తావ్డేతో పాటు బీజేపీకి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన జరగడానికి కొన్ని రోజుల ముందు, మహాయుతి కూటమి అధికారంలోకి వస్తే పాత ముఖాన్ని తిరిగి తీసుకురావచ్చు లేదా పూర్తిగా కొత్త ముఖాన్ని ఇవ్వవచ్చు అని తావ్డే అన్నారు. ఆయన ప్రకటన తర్వాత పెద్ద ఎత్తున చర్చ జరిగింది. వినోద్ ముఖ్యమంత్రి పదవి కోసం ఆసక్తిగా ఉన్నారని ఊహాగానాలు వచ్చాయి. అయితే, వినోద్ తావ్డే ఇప్పుడు ముఖ్యమంత్రి కాగలరా అనేది కాలమే నిర్ణయించాలి. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు వినోద్ తావ్డే, ఏక్‌నాథ్ ఖడ్సే, పంకజ ముండే పేర్లు చర్చలో ఉన్నాయి. ఖడ్సే ప్రస్తుతం శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీలో ఉన్నారు. దాంతో ఆయనకు ఇప్పుడు ఎలాంటి అవకాశం లేదు. పంకజ ముండేకు కూడా అవకాశం రావొచ్చని అంటారు కొందరు విశ్లేషకులు. లోక్‌సభ ఎన్నికలలో పంకజ ముండే ఓడిపోయారు. అయినప్పటికీ మహారాష్ట్ర బీజేపీలో ఆమె కీలక మహిళా నేత.ముఖ్యమంత్రి పదవికి మహిళా నేతలను పరిగణనలోకి తీసుకుంటే ఆమె ముందుంటారు. అయితే, మహారాష్ట్రలో బీజేపీ కొత్త ముఖంతో ప్రయోగాలు చేసే అవకాశాలు తక్కువే.

## మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్యకు నివాళులు
## అర్పించిన ఇల్లందు మండల టిడిపి




**తొలి సమయం ఇల్లందు నవంబర్ 25:** ఇల్లందు మాజీ శాసనసభ్యులు అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రుల్లో చనిపోయారు అయ్యారు ఈరోజు మధ్యాహ్నం వారి స్వగ్రామం హనుమంతులపాడులో ఇల్లందు టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో వారికి ఘనంగా నివాళులు అర్పించిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా పుట్ట ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రెండుసార్లు ఇల్లందు నియోజక వర్గం నుండి పోటీచేసి అవకాశం కల్పించింది 2009లో తెలుగుదేశం పార్టీ నుండి ఇల్లందు ఎమ్మెల్యేగా అబ్బయ్య గారు గెలిచారు గిరిజన ప్రాంతంలో అనేక పోరాటాలు గిరిజనుల కోసం మరియు ఎస్సీ బీసీ బిడ్డల కోసం అనేక పోరాటాలు చేశారు ఒక కార్మికుల నాయకుడిగా సర్పంచ్ గా మూడు మార్లు ఎమ్మెల్యేగా అనేక సేవలు అందించారు ఎంత ఎదిగిన ఒదిగుండే మన స్వతం కలవారు అబ్బయ్య గారు ఈరోజు వారి ఆత్మకు శాంతి కలగాలని టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమం లో పుట్ట ఉపేందర్ యాదవ్ క్లింట్ రోజ్ సీనియర్ నాయకులు మారపల్లి కుమారస్వామి తోలం వెంకటస్వామి సాల్మన్ రాజ్ కోత్వాల శ్రీనివాస్ గుండ్ల మొగిలి బొంత సోమయ్య ధనకొండ రవి పుట్టా శ్రీనివాస్ మాజీ సర్పంచ్ కాయం పాపయ్య గారు అజయ్ వెంకన్న సందీప్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు పప్పుల వెంకటేశ్వర్లు టెక్స్మో డీలర్ సతీష్ ఎలక్ట్రికల్ షాప్ రామ్మూర్తి గారు పూనమ్ సుధాకర్ మొండితో సతీష్ సన్నీ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులు సర్వే నిర్వహిస్తున్న
## పివైఎల్-పి ఓ డబ్లు ప్రతినిధి బృందం

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 25 :**




పిఓడబ్ల్యు, పివైఎల్ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఇల్లందు పట్టణంలోని ప్రజా వైద్యశాల, డాక్టర్ రాజారావు హాస్పిటల్, కల్పనా హాస్పిటల్, మణి హాస్పిటల్ , సర్వే నిర్వహించారు. ఈ సర్వే సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడు అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదల్లపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవస రమైన ఆపరేషన్లు అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రి ంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పెద ,మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని వారు విమర్శిం చారు ఈ కార్యక్రమంలో పివో డబ్ల్యూ జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క, పివైఎల్‌జిల్లా అధ్యక్షులుధారావత్‌దేవా పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్షానికి విద్యార్థిని బలి : మాజీ మంత్రి

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 25:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలైపోయిన వాంకిడి గిరిజన గురుకుల విద్యార్థిని శైలజకు కన్నీటి నివాళి అర్పిస్తున్నట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తెలిపారు. శైలజ ప్రాణాలు బలితీసు కున్న పాపం.. ఈ.. దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వానికి శాపంగా తగులుతుందన్నారు. 25 రోజులుగా విద్యార్థిని శైలజ వెంటిలేటర్ మీద నరకం అనుభవించిందని సత్యవతిరాథోడ్ ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శైలజ తల్లిదండ్రులకు గుండె కోతను మిగిల్చారని, తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. విషాహారం వల్ల కన్నుమూయడం తీవ్రంగా కలిచి వేస్తున్నదన్నారు. వాంకిడి గురుకులంలో నాణ్యత లేని భోజనం పెట్టడం పాపం కాగా, అస్వస్థతకు గురైన విద్యార్థులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించకపోవడం మరొక పాపం. అడుగడుగునా ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం విద్యార్థిని ప్రాణాలు తీసిందని మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ అన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో బిడ్డను పట్టుకొని అక్కడే ఉన్న శైలజ తల్లిదండ్రులకు కూడా భరోసా ఇవ్వడం లోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి వైఫల్యం చెందిందని, చివరకు ఆ అమ్మాయి చావును కూడా దాచి పెట్టాలనే ఉద్దేశంతో, దొంగ చాటున మృతదేహాన్ని తరలిస్తుండడం సిగ్గుచేటన్నారు. గిరిజన విద్యార్థినీ మృతికి బాధ్యత వహిస్తూ కుటుంబానికి రూ. 50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా లావుడ్యా మంజుల భాస్కర్ నియామకం

**- కష్టపడి పని చేసిన వాళ్లకు గుర్తింపు - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి**

**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 25 :** పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా లావుడ్యా,మంజుల భాస్కర్, వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మరియు సభ్యులచే పాలకుర్తి నియోజక వర్గం శాసన సభ్యురాలు ప్రమాణ స్వీకారం చేయించారు.. ఈ సందర్భంగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటదని అన్నారు నూతనంగా నియమితులైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు రైతులతో సమన్వయతో ముందుకెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడతానని అన్నారు రెండు లక్షల రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. టిఆర్ఎస్ విధ్వంస పాలన నుండి ఇప్పుడిప్పుడే రాష్ట్రం పేరుకుంటుందని అన్నారు. వ్యవసాయ మార్కెట్లో దళారీ వ్యవస్థ లేకుండా నిర్మూలన చేస్తానని అన్నారు.. కొడకండ్ల వ్యవసాయ కమిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ ప్రమాణ



స్వీకారోత్సవంలో డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు డాక్టర్ రామచంద్రనాయక్. తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీ రవీందర్ నాయక్, డాక్టర్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గ నాయకులు బ్లాక్ మరియు మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.. పాలకుర్తి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి గిరిజన సంప్రదాయ నృత్యాలు ప్రమాణ స్వీకారోత్సవంలో అత్యంత ఆకర్షణీయంగా నిలిచాయి

# ఎమ్మెల్సీ సీటుపై కొండా మురళీ దృష్టి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపు..కొండా వైపే మొగ్గు!**

**- ఇచ్చిన హామీ మేరకు మాటను నిలబెట్టుకోనున్న ముఖ్యమంత్రి**

**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 25 :** వచ్చే మార్చిలో ఎమ్మెల్యేల కోటాలో నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వాటిలో ప్రస్తుతం శాసనసభలోని బలబలాల దృష్ట్యా కాంగ్రెస్ కు మూడు, బీఆర్ఎస్ కు ఒకటి దక్కే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల నుంచి ఆశావాహులు ఎమ్మెల్సీల సీట్లపై నజర్ వేశారు.ప్రధానంగా కాంగ్రెస్ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని వారితో పాటు పలువురు సీనియర్ నేతలు ఎమ్మెల్సీ సీటు దక్కించుకునేందుకు అధిష్టానం వద్ద పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో ఓరుగల్లు నుంచికాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మరోసారి శాసనమండలిపై కన్నేశారని చర్చ జోరుగా కొనసాగుతుంది. 2023 ఎన్నికల్లో పరకాల నుంచి పోటీకి కొండా మురళీ ప్రయత్నాలు చేశారు. కానీ ఎన్నికల తర్వాత ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడంతో ఆయన పరకాల బరి నుంచి తప్పుకున్నట్లు అప్పట్లో చర్చించుకున్నారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పోచమ్మ మైదాన్ వద్ద జరిగిన సభలో కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కార్యకర్తలు నినాదాలు చేశారు. కాగా సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి స్వయంగా కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవి ఇచ్చే బాధ్యత తనదని హామీనిచ్చారు. ప్రస్తుతం శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీ సీట్లు ఖాళీ అవుతుండడంతో కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లుగా సమాచారం. 2003లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఘన విజయం సాధించి తొలిసారి శాసనమండలిలో కొండా మురళీ అడుగుపెట్టారు. ఆ తర్వాత 2015 డిసెంబర్ 11న జరిగిన ఎన్నికల్లో రెండవసారి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే 2021 వరకు ఎమ్మెల్సీగా పదవీకాలం ఉన్నప్పటికీ 2018లో కొండా దంపతులు బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. పార్టీ మారిన నేపథ్యంలో 2018 డిసెంబర్ 22న ఎమ్మెల్సీ పదవికి కూడా కొండా మురళీ రాజీనామా చేయాల్సి వచ్చింది. మూడోసారి శాసనమండలిలో అడుగుపెట్టేందుకు కొండా మురళీ ముమ్మురంగా ప్రయత్నాలు చేస్తున్నారనే చర్చ కొనసాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో ఒకసారి, సీఎం హెూదాలో మరోసారి కొండా మురళీకి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెడతారనే చర్చ ఉమ్మడి ఓరుగల్లు జిల్లాలో జోరుగా కొనసాగుతుంది. మంత్రి హెూదాలో కొండా సురేఖ ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజల జీవితాలలో వెలుగులు నింపడానికి చేస్తున్న విశేష కృషితో పాటు..తన భర్త కొండా మురళీ ఏ పదవి లేకున్నా తనను నమ్ముకున్న నిరుపేదల కోసం నిరంతరం కష్టపడే మనస్తత్వం కలిగిన



జనహృదయనేతకు ఎమ్మెల్సీ పదవి దక్కినట్లయితే..కొండా దంపతుల సారథ్యంలో ఉమ్మడి ఓరుగల్లు జిల్లాకు చెందిన పేద ప్రజల బ్రతుకులలో వెలుగులు నిండుతాయని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పలువురు మేధావులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకునేందుకు కొండా మురళీకి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

## యాదవ వనసమారాదన కార్యక్రమంను
# విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**డీసీసీబీ డైరెక్టర్, మేకల మల్లిబాబు యాదవ్**

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 25:** ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నాడు జరిగిన యాదవ కురుమ బంధువుల మన సమారాధన కార్యక్రమం లో భారీ ఎత్తున వేలాదిగా పాల్గొని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపినారు. సోమవారం నాడు అఖిలభారత మహాసభ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేవలం మూడు రోజుల సమయంలోనే ఈ కార్యక్రమం నిర్ణయం తీసుకొని ఏర్పాట్లు చేయడం జరిగిందని, అయినా కూడా అఖిల భారత యాదవ మహాసభ పిలుపుమేరకు వేలాదిగా కుటుంబాలతో సహా పాల్గొనడం యాదవుల ఐక్యతకు నిదర్శనమని, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ తో పాటు కొమురెల్లి మల్లన్న దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్ తదితరులు పాల్గొని వారి



ప్రసంగాలతో యాదవులకు, కురుమ లకు రాజకీయ చైతన్యం కలగాలని, స్ఫూర్తినింపడం చాలా సంతోషదాయకమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య,పొదిలి సతీష్, బండారు ప్రభాకర్, పొదిలి ఆదినారాయణ, తెల్లబోయిన రమణ చేతుల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ పాయిజన్‌కి గురై విద్యార్థిని మృతి

**కుమ్రం భీం ఆసిఫాబాద్ నవంబర్ 25** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాంకిడి గిరిజన అశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌కి గురై గత కొన్ని రోజులుగా నిమ్స్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థిని శైలజ సోమవారం మృతి చెందింది.అక్టోబర్ 30న వాంకిడి ఆశ్రమ పాఠశాలలో



ఫుడ్ పాయిజన్ జరగగా 64 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ముగ్గురు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చేర్పించారు.వీరిలో ఇద్దరు కోలుకోగా శైలజ పరిస్థితి విషమించడంతో వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించారు. దాదాపు 20 రోజులుగా చికిత్స పొందిన ఆమె చివరకు మృత్యువాత పడ్డారు. శైలజ మృతితో తల్లిదండ్రులు, బంధువు ల రోదనలు మిన్నంటాయి.

## సివిల్ వివాదాలను కోర్టుల్లో
# పరిష్కరించుకోవాలి

**జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే**



**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 25:** సివిల్ వివాదాలను కోర్టుల్లో పరిష్కరించుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన 18 మంది నుంచి ఎస్పీ పిర్యాదులు స్వీకరించి, వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబధిత పోలీసు అధికారులను అదేశించారు. అలాగే ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేయాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులకు
# అధికారులు చర్యలు తీసుకోవాలి


**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 25** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి ప్రజావాణి వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖితపూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దరఖాస్తుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 54 మంది దరఖాస్తులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఆర్డిఓ మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బుద్ధారం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే జిఎస్ఆర్ దంపతుల ప్రత్యేక పూజలు

**తొలి సమయం భూపాలపల్లి నవంబర్ 25:**



గణపురం మండల పరిధిలోని భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు పద్మ దంపతుల సొంత గ్రామమైన బుద్ధారం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మాసాలన్నిటిలో కార్తీకమాసానికి ప్రాముఖ్యత ఎక్కువ అందులోను కార్తీకమాసం సోమవారం అనేది చాలా పవిత్రమైనది ఈ రోజున శివుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే దరిద్రాలన్నీ తొలిగిపోతాయినీ వారు అన్నారు. కార్తీక మాసంలో జరిగే శుభకార్యాలు పండుగలు కార్తీక మాసం ముఖ్యంగా శివుడి విష్ణు లక్ష్మీ దేవిల పూజలు అంకితం చేయబడిందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. కార్తీక మాస సోమవారం లో శివుడిని ఆరాధిస్తే ఆయన అనుగ్రహం పొంది సకల పాపాలు తొలగితాయని అదృష్టం కలిసి వస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

# చిక్కీల్లో సైతం డబ్బులు కాజేసిన జగన్

**- సుద్దపూసలా కబుర్లు చెప్పడం వింతగా ఉంది**

**- గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను నాశనం చేశారు - జగన్ కు మంత్రి నారా లోకేశ్ స్ట్రాంగ్ కౌంటర్**

**అమరావతి, నవంబర్ 25:** ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంపై జగన్, లోకేష్ మధ్య సోషల్ మీడియా వేదికగా వార్ నడిచింది. కూటమి ప్రభుత్వ వచ్చినప్పటి నుంచి ఫీజు రీయింబర్స్ చేయలేదని జగన్ విమర్శలు చేస్తే .. చిన్న పిల్లలకు అందించే చిక్కీల్లో సైతం డబ్బులు ఎగ్గొట్టిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు సుద్దపూసలా కబుర్లు చెప్పడం వింతగా ఉందని మంత్రి నారా లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందన్న జగన్ విమర్శలపై ట్విట్టర్ వేదికగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేశారు. జగన్ ఏం పోస్టు చేశారంటే"కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారిపై చంద్రబాబు కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించింది." అని దానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ కూడా పోస్టు చేశారు. అసలు విద్యార్థులకు డబ్బులు ఎగ్గొట్టిన వైసీపీ అధినేత జగన్ ఇప్పుడు సుద్దపూసలా కబుర్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు మంత్రి నారా లోకేష్. మీ నిర్వాకాన్ని నా యువగళం పాదయాత్రలోనే విద్యార్థులు నా దృష్టికి తెచ్చారు. వారికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని సమస్య పరిష్కరించాం. గత ప్రభుత్వ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని, విద్యార్థుల సర్టిఫికెట్లను తక్షణమే అందజేయాల్సిందిగా కళాశాలలను ఆదేశించాం. ఇకపై ఫీజు రీఎంబర్స్ మెంట్ సొమ్మును నేరుగా కళాశాలలకు చెల్లించేలా ఇటీవలే నిర్ణయం కూడా తీసుకున్నాం.' అని మంత్రి పేర్కొన్నారు.'గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించారు. మీ అనాలోచిత, అవినీతి విధానాల కారణంగా రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లల్లో 4 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయిన విషయం వాస్తవం కాదా?. ఉపాధ్యాయులు, విద్యార్థులను సిద్ధం చెయ్యకుండానే సీబీఎస్ఈ పరీక్షా విధానం తీసుకొచ్చారు. నీ నిర్ణయాలు బ్లైండ్‌గా ఫాలో అయితే ఆ పిల్లలంతా బోర్డు పరీక్షల్లో తప్పి డిప్రెషన్‌లోకి వెళ్లేవారు. ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యం పెంచకుండా, టోఫెల్, ఐబీ శిక్షణ ఇచ్చేవారు లేకపోయినా అమలు చేశామని డబ్బా కొట్టుకోవడం. ఇలా ఒక్కటేంటి విద్యా వ్యవస్థను నాశనం చేసిన పాపం మీదే.' అంటూ లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.నాడు - నేడు అంటూ పబ్లిసిటీ పీక్‌కు తీసుకెళ్లారు కానీ విషయం వీక్ అని తేలిందని లోకేశ్ మండిపడ్డారు. వైసీపీ హయాంలో పాఠశాలల్లో బల్లలు, తాగునీరు, టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదని ధ్వజమెత్తారు. తన క్షేత్రస్థాయి పర్యటనల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ఇక ట్యాబులు ఇంటికి ఇవ్వడం వల్ల జరుగుతున్న అనర్థాలను మీరు నేరుగా తల్లిదండ్రులనే అడిగి తెలుసుకోవచ్చని అన్నారు. 'మీరు చేసిన విధ్వంసాన్ని ఒక్కొక్కటిగా సరి చేస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఖాళీగా ఉన్న 16,347 టీచర్ పోస్టులను మెగా డీఎస్సీతో భర్తీ చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. విద్యార్థులు, తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా విద్యాదీవెన, వసతిదీవెన స్థానంలో పాత ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి తీరుతాం. రాబోయే ఐదేళ్లలో ఏపీ విద్యా రంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం సంకల్పించింది. మీలాంటి మారీచులు ఎంత తప్పుడు ప్రచారం చేసినా విద్యా రంగ సంస్కరణల విషయంలో మా అడుగు ముందుకే!' అని లోకేశ్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# విద్యార్థులపై కక్షకట్టిన చంద్రబాబు

**- విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోంది - కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో తిరోగమనం**

**- విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారు - 11 లక్షల మంది విద్యార్థులకు ఇబ్బంది**

**- 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశాం - ఎన్నికల కోడ్ కారణంగా ఇవ్వలేకపోయాం**

**- డిసెంబర్ నాటికి 3500 కోట్ల బకాయిలు - ప్రభుత్వంపై ట్విట్టర్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు**

**అమరావతి, నవంబర్ 25:** ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేశారు. జగన్ ఏం పోస్టు చేశారంటే"కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. వారిపై చంద్రబాబు కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం ఆవేదన కలిగించింది." అని దానికి సంబంధించిన పేపర్ క్లిప్పింగ్ కూడా పోస్టు చేశారు. చంద్రబాబు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోందని విమర్శించారు జగన్. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారన్నారు. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసిందన్నారు. 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను కూడా దెబ్బతీశారని ధ్వజమెత్తారు. వసతిదీవెన, విద్యాదీవెన నిలిపేసి, డిగ్రీ, ఇంజినీరింగ్, డాక్టర్ చదువుతున్నవారినీ ఇబ్బందిపెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ప్రతి త్రైమాసికం పూర్తికాగానే తల్లుల ఖాతాలో జమచేసే వాళ్లమని అన్నారు. ఇలా గత విద్యాసంవత్సరం డిసెంబర్ త్రైమాసికం వరకూ రూ. 12,609 కోట్లు ఒక్క విద్యాదీవెనకే ఖర్చు చేశామని తెలిపారు. తలరాతలను మార్చేది చదువులు మాత్రమేనని గట్టిగా నమ్ముతూ వైయస్సార్‌సీపీ హయాంలో మొత్తం ఈ రెండు పథకాలకే రూ.18వేల కోట్లు వరకూ ఖర్చు చేశామని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ కారణంగా జనవరి-మార్చి త్రైమాసికానికి, ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో ఇవ్వాల్సిన ఫీజు డబ్బులు వేయనీయకుండా కూటమి పార్టీలు ఈసీకి ఫిర్యాదు చేశాయన్నారు. పోనీ ఎన్నికలైన తర్వాత జూన్‌లో అయినా ఇచ్చారా అంటే అదీలేదన్నారు. ఏప్రిల్‌లో ఇవ్వాల్సిన వసతి దీవెన, ఏప్రిల్-జూన్, తర్వాత జులై-సెప్టెంబరు త్రైమాసికాలకు సంబంధించి ఫీజులు చెల్లింపులో అడుగూ ముందుకు పడ్డంలేదన్నారు. ఇప్పుడు అక్టోబరు-డిసెంబరు త్రైమాసికం కూడా సగం గడిచిపోయిందన్నారు. సుమారు రూ.2,800 కోట్లకుపైగా ఫీజులు రీయింబర్స్ చేయాల్సి ఉందని వివరించారు. మరో రూ.1,100 కోట్లు వసతిదీవెన బకాయిలు ఉన్నాయన్నారు. మొత్తంగా డిసెంబర్ నాటికి రూ.3,900 కోట్లకు చేరుకుంటాయని తెలిపారు. కానీ, ఈ ప్రభుత్వం తీరు చూస్తే మాటలేమో కోటలు దాటుతున్నాయి, కాళ్లేమో గడపకూడా దాటడం లేదు అన్నట్టు ఉందని విమర్శించారు. ఫీజులు కట్టక 11 లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. తల్లిదండ్రులు అప్పులు చేయడమో, వాటిని తీర్చలేక ఆస్తులు అమ్ముకోవడమో చేయాల్సి వస్తోందన్నారు. ఏ దారీలేనివారు తమ పిల్లలను పనులకు తీసుకెళు _న్నారు. చదువులకు నిలయమైన ఏపీలో దౌర్భాగ్యకర పరిస్థితులు ఇవి అంటూ విమర్శలు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.6,500 కోట్ల రీయింబర్స్‌మెంట్ బకాయిలను తీర్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది వైసీపీ ప్రభుత్వమేనని మండిపడ్డారు. 'అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతారాహిత్యంగా ఉండి ప్రతిపక్షంలోకి రాగానే విలువలు వల్లించడం మీకే చెల్లింది. విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో రూ.3500 కోట్లు బకాయిలు పెట్టి మోసం చేసిన కారణంగానే సర్టిఫికెట్లు రాక లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు.

# ఆమదాలవలస వైసీపీలో ముసలం

## శ్రీకాకుళం జిల్లాలో డీలా పడుతోన్న వైసీపీ

**అమరావతి, నవంబర్ 25:** ఆమదాలవలసలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి సీనియర్ నాయకుడు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఆయన తనయుడు నానితో పాటు కిల్లి సత్యనారాయణ హాజరుకాలేదు. వారితోపాటు వారి మద్దతుదారులు కొందరు సమావేశానికి ముఖం చాటేశారు. వారు హాజరుకాని వైనం ఇప్పుడు వైసీపీలో హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇటీవల ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్తగా చింతాడ రవికుమార్‌ను నియమించారు. మొన్నటి వరకూ ఇన్‌చార్జిగా ఉన్న మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాంను మార్చి యువకుడైన రవికుమార్‌కి అవకాశాన్ని "జగన్ ఇచ్చారు. ఊహించని ఈ పరిణామంతో తమ్మినేని సీతారాం తీవ్ర నిరాశకి లోనయ్యారు. ఆయనతోపాటు మొదట నుంచి తమ్మినేని కుటుంబం వెంట నడిచిన వారి మద్దతుదారులు షాక్‌కి గురయ్యారు. ఆ ప్రకటన వెలువడిన తర్వాత పలువురు నేతలు తమ్మినేని సీతారాంని కలుసుకుని ఆయనతో తాజా పరిణామాలపై చర్చించారు. వాస్తవానికి తమ్మినేని సీతారాం ఎన్నికల ముందే తనకు బదులుగా తనయుడు తమ్మినేని చిరంజీవి నాగ్‌కి ఆమదాలవలస నుంచి పోటీ చేసే అవకాశం కల్పించాలని అధినేతను కోరారు. దీన్ని జగన్ తిరస్కరించారు. తమ్మినేని సీతారాంనే పోటీ చేయాలని సూచిస్తూ ఆయననే 2024 ఎన్నికల్లో అభ్యర్థిగా ప్రకటించారు. వైసీపీ ఓటమి పాలైన తర్వాత కూడా ఆయన నియోజకవర్గ ఇన్ చార్జ్‌గా కొనసాగుతూ పార్టీ కార్యక్రమాలకు తమ్మినేని చిరంజీవి నాగ్ హాజరవుతూ వస్తున్నారు. ఉన్నట్లుండి చింతాడ రవికుమార్‌ను ఆమదాలవలస సమన్వయకర్తగా ప్రకటించడంతో వారు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. అందుకే చింతాడరవికుమార్ తొలిసారి నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశానికి హాజరుకాలేదని తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రకార్యదర్శిగా నియమితులైన మరో సీనియర్ నాయకుడు కిల్లి సత్యనారాయణ కూడా ఈ సమావేశానికి హాజరుకాలేదు. తమ్మినేని, కిల్లి ఇద్దరు గైర్హాజరవడం చర్చనీయాంశమైంది. కిల్లి సత్యన్నారాయణ స్థానికంగా అందుబాటులోలేకపోవడం వల్లనే హాజరుకాలేదని అంటున్నారు. తమ్మినేని సీతారాం, చిరంజీవి నాగ్, వారి మద్దతుదారులు సమావేశానికి రాకపోవడానికి కారణాలు ఏంటో తెలియదని నాయకులు అంటున్నారు. నూతన సమన్వయకర్త చింతాడ రవికుమార్ మాత్రం ఆమదాలవలస నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని చింతాడ రవికుమార్ అన్నారు. నాయకులు, కార్యకర్తలందరిని కలుపుకుని పని చేస్తానన్నారు. ఆమదాలవలసలో వైసీపీ జెండా ఎగురవేసే లక్ష్యంగా ముందుకు వెళ్తానన్నారు. ఆమదాలవలసలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నియోజకవర్గ సమన్వయకర్తగా చింతాడ రవికుమార్‌ను నియమించిన తర్వాత తొలిసారి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమదాలవలస మున్సిపాల్టీతోపాటు మండలం, బూర్జ, సరుబుజ్జిలి, పొందూరు మండలాలకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి వచ్చిన నాయకులందరిని పలుకరించి వారితో మాట్లాడారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులతోపాటు కార్యకర్తలు అంతా వచ్చారు. ఎంపిపి, జడ్పీటీసి, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు ఇలా ప్రస్తుతం పదవిల్లో ఉన్న వారితోపాటు మాజీలు కూడా హాజరయ్యారు. పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ కార్యాచరణపై తమ మనస్సులలోని మాటలను తెలియజేశారు. ఈ సమావేశం అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించిన జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలను తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో వైకాపా జెండాను ఆమదాలవలసలో ఎగురవేసేందుకు కలసి పని చేస్తామన్నారు. చిన్నచిన్న సమస్యలు పార్టీలోఉన్నాయని అవన్నీ సద్దుమణిగిపోతాయని రవికుమార్ అన్నారు. సమన్వయకర్తగా తన పేరును జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన తర్వాత నాయకులు అందరిని కలుసుకుని సహకరించాలని కోరడం జరిగిందన్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి చెప్పిందే తనకు వేదమని అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. వివిధ కారణాల వల్ల కొందరు నాయకులు ఈ సమావేశానికి రాలేనప్పటికీ భవిష్యత్‌లో వారంతా కూడా ఆమదాలవలసలో వైసీపీ కోసం పని చేస్తారన్నారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు పరిపాలన ఎలా ఉందో అందరూ చూస్తున్నారన్నారు రవి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా దాట వేత ధోరణిని అవలంభిస్తున్నారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చరాని గుర్తు చేసారు. ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో ఇసుక దోపిడి యథేచ్ఛగా సాగుతుందన్నారు. ఈ విషయం అధికారులకి తెలిసినా వారు పట్టించుకోవడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో ఎటువంటి పరిణామలు జరుగుతున్నాయో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రానున్న రోజులలో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు అంతా కలసి పనిచేయాలని చింతాడ రవికుమార్ పిలుపునిచ్చారు. సమన్వయకర్తగా ఎంపికైన వ్యక్తి నిర్వహించే తొలి సమావేశానికి కీలక నేతలు హాజరుకాకపోవడం సంచలనంగా మారింది. ఈ పరిణామాలు ఎటుదారి తీస్తాయోననేది కార్యకర్తలు, జిల్లా నేతలు చర్చించుకుంటున్నారు.

# రాష్ట్ర స్థాయి రోడ్లకు టోల్‌టాక్స్

**- ప్రయోగాత్మకంగా టాక్స్ పెట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం - గోదావరి జిల్లాల నుంచే ప్రారంభం**

**అమరావతి, నవంబర్ 25:** అభివృద్ధి సంస్కరణలు ఎప్పుడూ ప్రభుత్వానికి కత్తి మీద సాములానే ఉంటాయి. ఒక్కోసారి ప్రజల్లో మంచి పేరు తెచ్చి పెడితే మరోసారి అదే తీవ్ర వ్యతిరేకతను రగులుస్తుంది. ఇప్పుడు ఏపీలోని కూటమి ప్రభుత్వం అలాంటి ప్రయోగాన్ని చేపడుతోంది. అదే జిల్లా రోడ్లకు సైతం టోల్ టాక్స్ వర్తింపజేయాలనే ఆలోచన. ప్రయోగాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా 18 రోడ్లను ఎంపిక చేసి టోల్ టాక్స్ ఆచరణలో పెట్టబోతుంది. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నేషనల్ హైవేలకు పిలిచినట్లుగానే ఏపీలోని జిల్లా రోడ్లకు సైతం టెండర్లు పిలిచి అభివృద్ధి చేస్తామన్నారు చంద్రబాబు. ఈ పనిని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలుగా అప్పజెప్పాలి అనేది ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం తమ దగ్గర ఉన్న కొంత మొత్తం (900కోట్లు) తో రాష్ట్రంలోని రోడ్లకు ఉన్న గుంతలు పూడ్చే పనిలో ఉన్నామని వివరించారు. వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలంటే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు అప్పజెప్పడమే మంచి ఆలోచన అన్నట్టుగా చెప్పరాయన. అయితే ఈ ఆలోచన ఆచరణలోకి రావాలంటే రాష్ట్రంలోని రోడ్లకు కూడా హైవేలుకు ఉన్నట్టే టోల్ టాక్స్ వసూలు చేయాల్సి ఉంటుంది అని సమాచారం.

# ఈవీఎంలలో అవకతవకలు జరిగాయి

**మహారాష్ట్రలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి**

**శివసేన ఎంపీ సంజయ్ రౌత్**



**న్యూఢిల్లీ,నవంబర్25:** మహారాష్ట్ర ఎన్నికల వేళ ఈవీఎంలలో అవకతవకలు జరిగాయని శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. బ్యాలెట్ పేపర్లను వాడి మహారాష్ట్రలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని సంజయ్ రౌత్ సోమవారం డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి 288 స్థానాలకు గాను 230 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అఘాడీ 46 స్థానాలను గెలుచుకుంది. శివసేన (యూబీటీ) 95 సీట్లలో పోటీ చేయగా కేవలం 20 మాత్రమే గెలుచుకుంది. దీనిపై ముంబైలో సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడారు. ఈవీఎంలకు సంబంధించి తమకు దాదాపు 450 ఫిర్యాదులు అందాయని తెలిపారు. పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఈ అంశాలపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. ఈ ఎన్నికలు న్యాయబద్ధంగా జరిగాయని ఎలా చెప్పగలమని ప్రశ్నించారు. అందుకే ఫలితాలను పక్కనబెట్టి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. కొందరు మహాయుతి అభ్యర్థులు భారీ తేడాతో విజయం సాధించడంపై సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. వారు చేసిన విప్లవాత్మక పనులు ఏమున్నాయని, అంత భారీ మెజార్టీతో వారు ఎలా గెలుస్తారని సంజయ్ రౌత్ అన్నారు. ఇటీవల పార్టీలు మారిన నేతలు కూడా ఎమ్మెల్యేలుగా గెలిచారని చెప్పారు. ఇది అనుమానాలకు తావిస్తోందని తెలిపారు. శరద్ పవార్ వంటి సీనియర్ నాయకుడు తొలిసారిగా ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేశారని, దీనిని విస్మరించలేమని అన్నారు.

# రాష్ట్రంలో అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ పెట్టుబడులు

**రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు**

**సంస్థ రాకతో వెయ్యి ఉద్యోగాలు లభించే అవకాశం**

**ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి**

**ప్రభుత్వ పరంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్న మంత్రి**

హైదరాబాద్, నవంబర్ 25

తెలంగాణలో మరో కంపెనీ పెట్టుబడులకు సిద్ధమైంది. పెట్టుబడులతో పాటు మరో వెయ్యి మందికి ఉపాధి కలగనుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినియమ వస్తువులు, విడి భాగాలు అందించే అంబర్-రెసోజెట్ భాగస్వామ్య సంస్థ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చనట్లు మంత్రి తెలిపారు. పలు దిగ్గజ కంపెనీలకు ఎలక్ట్రానిక్ వినిమయ వస్తువులు, విడిభాగాలు అందించే 'అంబర్- రెసోజెట్ భాగస్వామ్య సంస్థ రాష్ట్రంలో రూ.250 కోట్ల పెట్టుబడులతో ఉత్పాదన ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. సోమవారం నాడు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో సంస్థ ప్రతినిధులు తమ పెట్టుబడుల ప్రణాళికను వెల్లడించారు. అంబర్- రెసోజెట్ సంస్థకు ప్రభుత్వ పరంగా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ సంస్థ దేశంలోని పలు కంపెనీల కోసం రూమ్ ఏసీలు, అత్యాధునిక వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, పారిశ్రామిక ఎయిర్ కండిషనర్ల లాంటి పలు పరికరాలకు ఉత్పత్తి చేసి అందిస్తోందని ఆయన తెలిపారు. వచ్చే మూడేళ్లలో రూ.250 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు నెలకొల్పుతుందని శ్రీధర్ బాబు చెప్పారు. దీని వల్ల ప్రత్యక్షంగా వెయ్యి మందికి ఉద్యోగాలు లభిస్తాయని పేర్కొన్నారు. త్వరలోనే అత్యాధునిక ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు(పిసిబి) ల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని శ్రీధర్ బాబు వెల్లడించారు. వందేభారత్ రైళ్లు, మెట్రో రైళ్ల ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలతో పాటు, బస్సులు, డిఫెన్స్ వాహనాలు, పారిశ్రామిక అవసరాలకు ఎయిర్ కండిషనర్ల తయారీలో అంబర్ ఎంటర్ ప్రైజెస్ కు మంచి పేరుందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి యూనిట్లు ఉన్న అంబర్ తాజాగా హైదరాబాద్ ను గమ్యస్థానంగా ఎంచుకున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, టీజీఐఐసీ ఎండీ డా. ఇ. విష్ణువర్ధన్ రెడ్డి, సిఇఓ మధుసూదన్, డైరెక్టర్ ఎలక్ట్రానిక్స్ డా. ఎస్ కె శర్మ, అంబర్, రెసోజెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటి..?

**అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించే ప్లాన్!**

**ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..?**

**అదానీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలి**

**మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్**

**హైదరాబాద్, నవంబర్ 25:**
సీఎం తీసుకున్న ఈ నిర్ణయం పై మాజీ మంత్రి , బిఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు.స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి..? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని , ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు.

# ముగిసిన జేఈఈ దరఖాస్తు గడువు

**న్యూఢిల్లీ,నవంబర్25:** దేశవ్యాప్తంగా ఉన్న ఎన్ఐటీలు, ట్రిపుల్‌ఐటీల్లో బీటెక్, బీఆర్క్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) 2025 జనవరి సెషన్ దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. గడువు సమయం ముగిసే నాటికి సుమారు 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసుకున్నారు. అక్టోబర్ 28న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియలో మొదటి రెండు వారాల్లో కేవలం 5.10 లక్షల మందే దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఈసారి దరఖాస్తుల సంఖ్య తగ్గిపోవచ్చని అనుకున్నా, చివరికి అంచనాలను అధిగమిస్తూ 13.8 లక్షల మందికి పైగా దరఖాస్తులు అందాయి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101